

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,24 నవంబర్ 2025

8 పేజీలు


### భక్తులు విఘ్నేశ్వరస్వామివారి

# ఆశీస్సులు పొందాలి..





**- ప్రభత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ ఆలయం అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామివారి దేవస్థానంలో పురోహితు లు మంత్రోచ్ఛారణల నడుమ పూజాది కార్యక్రమాలు నిర్వహించి, వేద పండితులు ప్రధాన కార్యదర్శికి ఆశీర్వచనం పలికారు. ఆదివారం ఉదయం అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లు ఆర్.మహేష్ కుమార్ (కోనసీమ జిల్లా) జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి (తూర్పుగోదావరి జిల్లా) కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు ప్రత్యేకపూజలు నిర్వహించుకు న్నారు.దేవస్థానం పురోహితులు ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణరాజు తొలుత ముఖ్య అతిథులైన ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు ఎస్పీకు పూర్ణకుంభంతో ఘనంగా స్వా గతం పలికారు.

అనంతరం సాంప్రదాయబద్ధంగా ఆలయంలోకి ఆహ్వానించి స్థానిక ఆధ్యాత్మిక,సాంస్కృతిక సాంప్రదాయబద్దంగాప్రత్యేక పూజాది కార్యక్రమా లు నిర్వహించారు.ఈసందర్భంగా వేదపండితులు ఆలయ కీర్తి మరియు విశిష్టత గురించి ముఖ్య అతిథులకు వివరించారు.ఈ ప్రత్యేక పూజలు శాంతి,అభివృద్ధి మరియు ప్రజల్లో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే అంకురాలుగా నిలవాలని వేద పండితులు ఆశీర్వచనం పలికారు. వివిధ శాఖల అధికారులూ, ప్రజా ప్రతినిధులూ ఈ ప్రత్యేక పూజ యజ్ఞంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేవస్థాన నిర్వహణ, పూజా విధులకు సంబంధించి ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామన్నారు.

ఈకార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత అధికారులకు మరియు భక్తులకు ప్రధాన కార్యదర్శి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పి సుంకర మురళీమోహన్,తాసిల్దార్ సిహెచ్ విద్యాపతి,ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య అభివృద్ధి కేంద్రంగా రావులపాలెం

- ఎమ్మెల్యే బండారు
- క్రీమ్ స్టూడియో ఫర్నిచర్,అవాలన్ హెూటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** రావులపాలెం సివిఆర్ గ్లాస్ బర్డ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన క్రీమ్ స్టూడియో ఫర్నిచర్ ఇంటీరియర్ షాపును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదివారం ప్రారంభించారు. రావులపాలెంజూనియర్‌కళాశాల ఎదురుగా నూతనం గా ఏర్పాటు చేసిన అవాలన్ హెూటల్స్‌ను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ప్రారంభించారు. వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, కుసంపూడి రామకృష్ణంరాజు,ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, సత్తి మనోహర్ రెడ్డి, బండారు సందీప్, మూలారెడ్డి, చిన్నం రామచంద్ర రెడ్డి, చిలువూరి సతీష్ రాజు, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్య దేవుని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీవీరవెంకట సత్య నారాయణ స్వామివారి దర్శనార్థం ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీస్వామివారి సన్నిధికి విచ్చేశారు.

ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం అధికారులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించుగా దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

# అధికారుల అనాలోచిత నిర్ణయాలు..

### కూటమి ప్రభుత్వానికి కొత్త తలనొప్పులు

-తొందరపాటు నిర్ణయాల వల్ల ప్రశాంతమైన గ్రామాలలో కక్షలు, కార్పన్యాలు ప్రారంభం

-న్యాయం జరగకపోవడంతో కోర్టులకు ఎక్కుతున్న జనం,

పంచాయతీ సొమ్ము, మండల నిధులు కోర్టు ఫీజుల పాలు

-పెరవలి మండలంలో పూర్తిస్థాయి గల అధికారులు లేకపోవడంతో జరుగుతున్న వరుస సంఘటనలే ఇందుకు సాక్ష్యం

**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి మండలంలో అధికారుల అనాలోచిత నిర్ణయాలు వల్ల కూటమి ప్రభుత్వానికి కొత్త తలనొప్పులు ఎదురవుతున్నాయి .పెరవలి మండలంలో పూర్తిస్థాయి గల అనుభవ జ్ఞులైన అధికారులు లేకపోవడం అనుభవరాహిత్యం గా వారు తీసుకునే తొందరపాటు నిర్ణయాలు వల్ల ప్రశాంతమైన గ్రామాల్లో కక్షలు కార్పన్యాలు ప్రారంభం అవుతున్నాయి.అధికారులుచుట్టూకాళ్లు అరిగేలా తిరిగిన్యాయం జరగకపోవడంతో స్థానికు లు కొద్దిమంది కోర్టులకు ఎక్కుతున్నారు. అందువల్ల పంచాయితీల సొమ్ము,మండల నిధులుకోర్టు ఫీజుల పాలవుతున్నాయి. ఒకరిద్దరూ అధికారుల అత్యుత్సాహం కూటమిప్రభుత్వానికి కొత్తతలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. పెరవలి మండలంలో వరుసగా జరుగుతున్న సంఘటనలు పరిశీలిస్తే ఈవిషయం తేటతెల్లం అవుతుంది. పెరవలి నుండి కాపవరం వరకు వెళ్లే రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అంతవరకు బాగానే ఉన్నా రోడ్డు విస్తరణ కోసం అధికారుల అండదండలతో ఒకరిద్దరు నాయకుల అత్యుత్సాహం ప్రదర్శించి నూతనంగా వేసే సిమెంట్ రోడ్డు 18 అడుగులు




- తరువాయి 2లో..

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి

# ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

-సేవకు ప్రతిరూపంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను అభివర్ణించిన మంత్రి కందుల దుర్గేష్



**పుట్టపర్తి, మేజర్‌న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇరువురూఆత్మీయంగా పలకరించుకు న్నారు.అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవోపేతంగా పుట్టపర్తి లోని హిల్ వ్యూ ఆడిటోరియంలో నిర్వహించిన బాబా శతజయంతి వేడుకల్లో

- తరువాయి 2లో..

# ఆర్టీసి పెట్రోల్ బంకులో 82 లక్షల కుంభకోణంపై విచారణ జరపాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఆర్టీసి డిజల్ ఆయిల్ బంకులో జరిగిన 82 లక్షల రూపాయల కుంభకోణంపై సమగ్ర విచారణ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గత రెండు మాసాలుగా ఆర్టీసీ ఆయిల్ బంకులో అవినీతి జరిగిందని వివిధ పత్రికలలో,ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు వస్తున్నప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం పోలీస్ దర్యాప్తుకు ఎందుకు సిద్ధం కాలేదో ? మిలీనియం ప్రశ్నగా మిగిలిపోయిందని ఆయన పేర్కొన్నారు. పోలీస్ దర్యాప్తు చేసి ఎవరైతే బాధ్యులుగా నిర్ధారించబడతారో వారిపై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. పోలీస్ దర్యాప్తు చేయకుండా కొంతమంది అధికారులతో కొంతమంది జూనియర్ గుమస్తాలతో సుమారు 50 లక్షల రూపాయలు 9 మంది ద్వారా కట్టించుకుని



వారిని స్కామ్ నుండి మినహాయించినట్లు తెలుస్తుందని,మరో నలుగురు మాకు సంబంధం లేదని డబ్బులు కట్టలేదని ఆ నలుగురిని ఆర్టీసీ యాజమాన్యం నాలుగు రోజుల క్రితం సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టీసీ సంస్థకు సంబంధించిన 82 లక్షల రూపాయలు స్కామ్ జరిగితే,దానిపై సమగ్ర దర్యాప్తు జరపకుండా అవినీతితో సంబంధం ఉన్నవారు ఎవరో నిర్ధారించకుండా,కొంతమందితో కొంత డబ్బు కట్టించుకొని వారికి జరిగిన స్కాంతో సంబంధం లేనట్టు యాజమాన్యం పరిగణించడం చాలా అనుమానాలకు దారితీస్తుందని ఆయన అన్నారు.ఎవరిపై అయితే సస్పెండ్ విధించారో, ఆ సస్పెండ్ ఉత్తర్వులను తక్షణము రద్దు చేయాలని,ఆర్టీసీ ఆయిల్ బంక్ స్కాం పై సంపూర్ణ దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

## 5వ రోజుకు చేరిన మొక్కజొన్న రైతుల రీలే దీక్షలు

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు సంఘీభావం**



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని హనుమాన్ గూడెం గ్రామంలో మొక్కజొన్న రైతులు విత్తన పంట బకాయిలు కోసం చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం ఐదో రోజు జరిగాయి. ఈ దీక్షలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కంపెనీల పేర్లు లేకుండా స్థానికంగా మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ విత్తనాలు అమ్ముతూ అమాయకులైన కొందరు రైతులను మోసగిస్తున్నారని, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోసపోయిన మొక్కజొన్న విత్తన రైతులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సత్యసాయిబాబా జన్మదినోత్సవ వేడుకలు



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం కీర్తిశేషులు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి జన్మదినోత్సవ వేడుకలు ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగాయి. బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి చుక్క గోపాలకృష్ణ,ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో సునీల్,టైపిస్ట్ సుధారాణి,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలు

**గోపాలపురం, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కర్లపూడి జలావతి చిన్నబ్బాయి దంపతులు అన్నారు. బాబా వారి శత జయంతి ని పురస్కరించుకొని స్థానిక లలితాంబిక అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న సత్య సాయి బాబా వారి ఆలయం వద్ద ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.




ఈ సందర్భంగా జలావతి చిన్నబ్బాయి దంపతులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం చేపట్టినప్పుడు నుండి ప్రతి ఏటా బాబా వారి జయంతిని పురస్కరించుకుని భక్తులకు నూతన వస్త్ర, అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బాబా వారి పుట్టినరోజు సంఖ్య ను బట్టి అంతమంది పేదలకు నూతన వస్త్రాలు బహుకరిస్తున్నామన్నారు. అలాగే ప్రతినిత్యం బాబా వారికి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. నగర సంకీర్తన, సాయంత్రం హారతి, జ్యోతి ప్రజ్వలన, ఒంటి కార్యక్రమాలు భక్తులు చేపట్టారు. ఆలయం నిర్మాణం నుండి బాబా వారికి ప్రత్యేక పూజలు నిరంతరం చేస్తున్న సాయిరాం, గేదెల మంగాయమ్మ, కోయ రాజేశ్వరి, బాలగోపాల భాస్కరరాజు, తానింకి సత్యవతి, బుల్లాయమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంత్రప్రగడ వెంకటేశ్వరరావు, చదలవాడ సత్య,కాకర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అనాలోచిత నిర్ణయాలు..

మొదటిపేజి తరువాయి

మార్జిన్లతో కలిపి 24 అడుగులు రోడ్డు నిమిత్తం 30 అడుగులు ఖాళీచేశారు. తదుపరి మరల సర్వే పేరుతో హడావుడి చేసి ఎర్రజెండాలు పాతటంతో ఆ రోడ్లో నివసించే స్థానికులు తిరగబడటం అసలు రోడ్డు నిర్మాణమే ప్రారంభం చేయకుండా ఇంత హడావిడి చేయటం ఎంతవరకు సమంజసం అని అధికారులను నిలదీయడం అందరికీ తెలిసిందే. అధికారిక సర్వే జరగకుండానే మా ఇండ్ల వద్ద మెట్లు రాంపులు ఏ విధంగా కూల్చారో దానికి అనుమతులు ఎవరు ఇచ్చారు అని అధికారులను నిలదీయడంతో అధికారులు విస్తూ పోవడం జరిగింది. స్థానిక నేతలు ఒకరిద్దరూ అధికారుల అండ దండలు చూసుకుని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకుని వచ్చేలా సర్వే చేయకుండానే రోడ్డుకి ఇరువైపులా మెట్లను రాంపులను జెసిబి లతో తొలగించారు. నూతన “సిమెంట్ రోడ్ నిర్మాణానికి అవసరమైన పూర్తి సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని” “రోడ్డు నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని” పూర్తిగా సహకరిస్తామని అయితే ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం ప్రారంభించకపోవడం ఏమిటని అంటున్నారు.

అదేవిధంగా వదలి ముక్కామల ఆర్అండ్ బి రహదారినీ ఇటీవల విస్తరించి సిమెంట్ రోడ్డు వేసిన సంగతి తెలిసిందే. సిమెంట్ రోడ్డు నిర్మించడానికి 22 అడుగులు కావలసి ఉండగా సదరు రోడ్డు నిర్మాణ సమయంలో రోడ్డు నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్థానికంగా నివాసం ఉండే ఇండ్ల యజమానులను, స్థానిక నాయకులను ఒప్పించి కావాల్సిన స్థలాన్ని రోడ్డు విస్తరణ కోసం తీసుకొని రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారు. అయితే రోడ్డు వేయటం పూర్తయిన తర్వాత అన్నవరప్పాడు గ్రామంలో ఒకచోట రోడ్డుపైకే మురుగునీరు వదిలివేయటం మొదలుపెట్టారు. దీంతో స్థానికులు గ్రామపంచాయతీ చుట్టూ తిరిగి మురికి నీటి సమస్య పరిష్కరించమని కోరినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో మండల స్థాయి పిజిఆర్ఎస్ లోనూ జిల్లా కలెక్టర్ వద్ద పిజిఆర్ఎస్ లో ఫిర్యాదులు ఇచ్చారు. అయితే సమస్యను పరిష్కరించవలసిన మండల స్థాయి అధికారులు ఒత్తిడిలకు తల్లొగ్గడంతో సమస్యను మరింత జటిలం చేయడంతో సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా “నియోజకవర్గ నాయకులు ఇరువురు” ఈ విషయంపై దృష్టి సారించి, నిజానిజాలు నిర్ధారించి,ప్రశాంతంగా ఉండే గ్రామాలలో వర్గ విభేదాలు, కక్షలు వైశ్యామ్యాలు పెంచి పోషిస్తున్న అధికారులను దూరం పెట్టవలసి అవసరం ఉందని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

మొదటిపేజి తరువాయి

మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవాళికి సత్య సాయి బాబా బోధించిన ప్రవచనాలను, ఆయన గత స్మృతులను స్మరించుకున్నారు. బాబాసూచించిన ఆధ్యాత్మికత, శాంతి సందేశాలను, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. తాను ఈ శతజయంతి ఉత్సవంలో భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. సేవకు ప్రతిరూపంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబాను అభివర్ణించారు. ప్రపంచ శాంతికి పాటు పడదామని పిలుపునిచ్చారు. ఈ శతజయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో సభ్యుడైన మంత్రి కందుల దుర్గేష్ గత నాలుగు రోజులుగా ఉత్సవ ఏర్పాట్లను దగ్గరుండి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు అతిథులకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు.

## వీల్ చైర్లు,కృత్రిమ అవయవాల కోసం నమోదు చేసుకోవాలి

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** సామాజిక సేవా దృక్పథంతో ప్రముఖ సామాజికవేత్త దాకారపు కృష్ణ ఆధ్వర్యంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు విజయవాడ సిఎస్ఆర్ నిధులతో 2025 డిసెంబర్ నెలలో దివ్యాంగులకు వీల్ చైర్స్,కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం జరగనుందని నిర్వాహకులు ఆదివారం మీడియాకు ఓ ప్రకటనలో తెలిపారు. వీటిని పొందగలిగే వారు తమ పేర్లను ఈ నెల30 తేదీలోగా నమోదు చేసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన లబ్ధిదారులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి ఒకరికి ఒకరు సమాచారంఅందిచుకోవాలని తెలిపారు.సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 9553841547, 6304001826లను సంప్రదించాలని తెలిపారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో వాలంటీర్లకు ప్రశంసా పత్రాల పురస్కారం






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్-2 ప్రత్యేక సేవా శిబిరం విజయవంతంగా పూర్తి అయినందుకు కళాశాల ప్రాంగణంలో వాలంటీర్లకు డా॥ మాణికిరెడ్డి సత్యనారాయణచే ప్రశంసా పత్రాలు అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం కార్యనిర్వహణాధికారి పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి, వాలంటీర్లను అభినందింస్తూ విద్యార్థులకు సేవా దృక్పథం అవసరమని అన్నారు. ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ద్వారా ఎన్.ఎస్.ఎస్. ప్రాముఖ్యత, ఆవశ్యకత తెలియజేయాలన్నారు. కార్యమ్రానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాణికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ డా॥ మాణికిరెడ్డి సత్యనారాయణ సేవా భావాలు విద్యార్థులకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమం తదుపరి కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటే కార్యక్రమం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డా॥ మాణికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిర ప్రియదర్శిని అవార్డు గ్రహీతలు మీరే కావాలని విద్యార్థులను ప్రోత్సాహించారు. కలియుగంలో రాక్షసత్వం పెరుగుతుందని యువత దేశ సమగ్రతకు పట్టుకొమ్మలని, ప్రత్యేక సేవా శిబిరాల ద్వారా సమాజంలో ఎలా మెలగాలి, సదుపాయం, అవసరాలు వంటి వాటి పై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. వాలంటీర్లు తప్పకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. తదుపరి ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొన్న 50 మంది వాలంటర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటి విద్యార్థులు దేశానికి ప్రగతి రధాలు, వాలంటీర్లలో సేవా దృక్పథం, నైతిక విలువలు మొక్క లాగ రోజూ ఎదగాలని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ ఆహార్యం మనిషి విలువను పెంచదని, చదువు, సంస్కారం, నైతిక విలువలు జీవితంలో ఆదర్శనీయంగా నిలుస్తాయని అన్నారు. కళాశాల ప్రతీ కార్యక్రమంలో వెనుక వుండి నడిపిస్తున్న మాణికిరెడ్డి సత్యనారాయణ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో సత్యసాయి శతజయంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఆదివారం ఆత్రేయపురం గ్రామంలో శ్రీ సత్య సాయి పేపకాయల సూర్యారావు చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి శతజయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఓ బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మానవ సేవే మాదవ సేవ' అనినమ్మి,అదే తన జీవిత పరమార్ధంగా భావించి,అందరిని ప్రేమించి అందరికి ప్రేమను పంచిన దైవ స్వరూపుడు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి చారిట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పేపకాయల రామారావు, శెక్రటరీ, పేపకాయల సాయిబాబు సాయి శివ, ట్రెజరర్ మురళి, గ్రామ పెద్దలు,పేపకాయల రామకృష్ణ, జవ్వాది నరసింహమూర్తి, ముదునూరి లక్ష్మి, ముదునూరి విజయలక్ష్మి, వేగేశ్న. విజయలక్ష్మి,చిలువూరి పుష్పావతి,మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, టైపిస్ట్ పి.పురుషోత్తమరావు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చేయూత



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి జిల్లా, ఎటపాక మండలం, గుండాల కాలనీలో శ్రీదిరాల సత్యనారాయణ అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబానికి నేను ఉన్నానంటూ ఆటో యూనియన్ అధ్యక్షులు మర్మం శంకర్ మరియు ఆటో యూనియన్ సభ్యులు సహాయ, సహకారంతో ఆకుటుంబానికి 50 కేజీలు బియ్యం బ్యాగ్ లు అందించడం జరిగింది. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు మర్మం శంకర్ మాట్లాడుతూ మండలంలో ఎవరికైనా ఏది జరిగిన ఆ సమస్యలు పరిష్కారం కోసం మా ఆటో యూనియన్ అండగా ఉంటుందని, గుండాల కాలనీలో కే.ఎన్.పురం ప్రధాన రహదారి మరమ్మత్తులు, అలానే నల్లకుంటలో కూడ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఆసరా నిలిచామని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్మం శంకర్, కార్యదర్శి కాకని సురేష్, యం.రాము, కాకాని గోపి, గోసుల. అంజి, నాంపల్లి. రమేష్, మై సాక్షి రాకేష్, ఉజ్జగిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ జేఏసీ సభ్యులను, గుండాల కాలనీ గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఘనంగా మఠం విజయభాస్కర్ జన్మదిన వేడుకలు



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవ ర్గంలో ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలోని నెల్లిపాక తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీకాంత్, బాచినేని శ్రీకాంత్, గడేసుల రంజిత్ కుమార్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డిరామకృష్ణ, గ్రామ కమిటీ సెక్రటరీ గోండేలా నరేష్ కుమార్, సీనియర్ నాయకులు వంగేటి సూర్యనారాయణ,ఏలూరు ఉమామ హేశ్వరరావు, గుర్రం నిశాంత్, మద్దోజు విశ్వనాథం, గడేసుల శ్రీనివాస్, కాసులు, బొల్లా నరసింహారావు, ఎర్ర మహేష్, ముప్పాల జగ్గయ్య, గోండేలా కామేశ్వరరావు, చంద్ర శ్రీనివాసరావు, చిలుకూరి లక్ష్మణరావు, కిలారి రమణయ్య, గుంటుపల్లి హరీష్, రాజశెట్టి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఉచిత మెడికల్ క్యాంపుల ఏర్పాటు ద్వారా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందని,వారికి మంచి వైద్యం చేరువవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.ఆదివారం మండల పరిధిలోని పొడగట్లపల్లిలో ఏ.వి.ఆర్. చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రోగులకు కంటి పరీక్షల విధానాన్ని పరిశీలించారు.రావులపాలెం కేకే హాస్పిటల్ వైద్యులతో మాట్లాడారు. ఉచిత మందులు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో గోపిశెట్టి సత్యనారాయణ, అల్లూరు పెద్ద కృష్ణంరాజు, గాడాల త్రిమూర్తులు, గుత్తులు పట్టాభి రామారావు, బొక్క చిరంజీవి, ఛీకరమెల్లి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి సన్నిధికి వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని శ్రీ స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరథోత్సవ సేవలో కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ గణపతి, దేవస్థానం అధికారులు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా దృక్పథంతో అందించిన సేవా కార్యక్రమాలతో ప్రతిరోజు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం,శాంతి,ప్రేమ, సేవఅనే సూత్రాలద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింప జేయాలనే సంకల్పంతో విశ్వవ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని కొనియాడారు. సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు.కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ..సత్యసాయి బాబా విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. ఆయన అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారని, పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని ఎమ్మెల్యే అన్నారు.తొలుత భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. సాయిబాబా భక్తులు భజనలు, భక్తి కీర్తనలు పలువురు సాయి సేవా బృందం గానం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు కే.అశోక్ కుమార్, డా. డి.ఎన్.ఆర్.శ్యామల, సత్య సాయిబాబా జీవిత విశేషాలను ఆయన యొక్క విశిష్టత సభికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకటరావు, డ్రామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, సమాచారం పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, కలెక్టర్ పరిపాలన అధికారి రామ్మోహన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు కె.అశోక్ కుమార్, డా.డి.ఎన్.ఆర్.శ్యామల, పలువురు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి వైద్యసేవలు



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమండ్రి వారి అధ్వర్యంలో స్థానిక సిరిగిందలపాడులోని రామకృష్ణ మిషన్ వైద్య శాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ పోతుల రామారావు, డాక్టర్ దాసరి ఉమా మహేష్, డా.రాయుడు శ్రీనివాస్ పాల్గొని సుమారు 150 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియ చేసారు.అవసరమైన వారికి 50 మందికి రక్తపరీక్షలు, 8 మందికి థైరాయిడ్ పరీక్షలు,5గురికి ఇ.సి.జిలు, 9 మందికి ఎక్స్ రేలు, 7మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలియచేసారు. గిరిజన ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయానందా చెప్పారు. ఈ వైద్యశిబిరంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, రామకృష్ణ మిషన్ వైద్య సేవల సమన్వయకర్త కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు. రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

# నేటి నుండి 'రైతన్న...మీకోసం..'

**– ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలంలో ఈ నెల 24 నుంచి డిశంబర్ 3వ తేది వరకు మండలంలో రైతన్న.. మీకోసం..కార్యక్రమం జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఎంపిడిఓ ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమం క్రింద మండలంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులు, రైతు సేవా కేంద్రం స్థాయిలో ప్రతీ రైతు ఇంటిని సందర్శించడం జరుగుతుందని,

రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, దిగుబడులు, వారి అవసరాలను కల్టివేటర్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని, ఆధునిక వ్యవసాయ పద్దతులు, రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలు, ఇతర అంశాలను రైతులకు వివరించడం జరుగుతుందని, అలాగే పంచ సూత్రాలను సాగులో అమలు చేయడం వలన కలిగే ప్రయోజనాలను, రైతులకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు వివరించడం జరుగుతుందని, ప్రతీ గ్రామానికి ప్రత్యేక టీమ్ నిర్వహించి, ఇంటింటికి వెళ్ళి జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 24 నుంచి 29 వరకు ఆరు రోజుల పాటు మండలంలోని ప్రతీ ఇంటిని టీమ్ సభ్యులు సందర్శించడం జరుగుతుందని, ఈ నెల 30 నుంచి డిశంబర్ 3 వరకు రైతుల నుంచి సేకరించిన వివరాలను విశ్లేషణ చేయడం, చివరి రోజు రైతు సేవా కేంద్రాలలో స్థానిక రైతులతో సమావేశాలు నిర్వహించి 2025-26, ఖరిఫ్ 2026, రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొననున్నట్లు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జనసేన క్రియా శీలక కార్యకర్తలకు ప్రమాద భీమా చెక్‌లు పంపిణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వం పొందిన క్రియాశీలక జనసేన కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకి జనసేన పార్టీ అధినేత మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ సహకారంతో ఆ కుటుంబానికి భరోసా ఇస్తూ భీమా చెక్‌లను అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా తాడేపల్లిలో ఉన్న అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు చేతుల మీదుగా కాకినాడ జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు సమక్షంలో పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన పెద్దాపురం పట్టణంలోని 9వ వార్డుకు చెందిన కంది అప్పన్న కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చెక్‌ను, సామర్లకోట మండలం, పెదబ్రహ్మదేవం గ్రామంకు చెందిన మామిడాల శ్రీను కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసైనికుని కుటుంబానికి జనసేన రూ.5 లక్షల ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తాడేపల్లి లోని శ్రీ అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్‌లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ జట్టు కార్మిక విభాగానికి చెందిన బొల్లెం పెంటయ్య కుటుంబానికి అండగా నిలిచేందుకు, వారికి భరోసాగా రూ.5 లక్షల భీమా చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున, రాష్ట్ర టూరిజం, సంస్కృతి మరియు సినీ ఆటోగ్రఫీ మంత్రివర్యులు, రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల దుర్గేష్ సహకారంతో, జనసేన పార్టీ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రబాబు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం జనసేన పార్టీ నాయకులు, సభ్యత్వ వాలంటీర్ విజ్జనశివ, మరియు జనసైనికుడు వాన నారాయణ పాల్గొన్నారు.

## ఎస్సీ బాయ్స్ హాస్టల్ సందర్శించిన డాక్టర్ కే.హేమరాజు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. హేమరాజు నవంబర్ 23వ తేదీ ఆదివారం గౌరవ కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి వారి ఆదేశాలను అనుసరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న కానూరు-1సచివాలయంలో గల యస్.సి.బాలురవసతి గృహమును సందర్శించి పిల్లలను పరీక్షించి వారికీ తగిన మందులు ఇవ్వటం జరిగింది.

వారితో స్నేహపూర్వకంగా వాళ్ళఅలవాట్లు ,భవిష్యత్తులో వారు చేరుకొనే లక్ష్యాలను అడిగితెలుసుకొనివాటిని నెరవేర్చుకోవటా నికి తగిన సూచనలు ఇవ్వటంజరిగింది.ఈకార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్‌కె.హేమరాజు,యమ్పి.హెచ్ఈఓ.ఏ.రాజమోహన్, సూపెర్వైజెర్ కే.వి.నాగేశ్వరావు, హాస్టల్ వార్డెన్ యు. వినోదరావు, కానూరు1 వైద్యసిబ్బందిఏయన్‌యమ్ టి.రాజేశ్వరి, యమ్యల్ హెచ్పి. సి.హెచ్. లుధియారాణి, యమ్పి హెచ్ఏ జి.దుర్గాప్రసాద్, ఆశాలు యన్.పార్వతి, కే.నాగరాణి,యాతం. లక్ష్మి, ఏ.ద్వారక పాల్గొన్నారు.

# సత్య సాయిబాబా సామాజిక సేవలతో ప్రజలకు మేలు

**- ఐటీడీఏ కార్యాలయంలో సత్యసాయి జయంతి**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** భగవాన్ సత్య సాయి బాబా సామాజిక సేవలు గుర్తుంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి పురస్కరించుకొని భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్,గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, పిహెచ్ఓ దేవదానం, రంపచోడవరం తహసిల్దార్ పి.బాలాజీ, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని యం.సావిత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ భగవాన్ సత్య సాయి బాబా 1926 నవంబర్ 23న జన్మించారని, వంద సంవత్సరాల బాబా జయంతి కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరమన్నారు.సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు వివిధ రకాల వైద్య సేవలు, విద్య అందించడం,రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో త్రాగునీరు అందించడం, వివిధ సామాజిక సేవలు భగవాన్ సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు త్రాగునీటి సౌకర్యాలు కోసం ఎన్నో కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రత్యేక వైద్య శిబిరాలు భగవాన్ సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా గతంలో అందించడం జరిగిందన్నారు. తమ అమ్మమ్మ భగవాన్ సత్యసాయిబాబా ఆలయంలో తన చిన్నతనంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారన్నారు.

సత్య సాయిబాబా ముందుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన తర్వాత కొన్ని సభలలో పనులు గురించి మాట్లాడే వారన్నారు. భగవాన్ సత్యసాయి బాబా సిద్ధాంతాలు ప్రజలు పాటిస్తే మంచి గుర్తింపు ఉంటుందని, అదేవిధంగా భగవాన్ సత్యసాయి బాబాకు సుమారు 185 దేశాలలో భక్తులు ఉన్నారన్నారు. భగవాన్ సత్యసాయి బాబా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఎక్కువగా ఉండేవారని, అదేవిధంగా వాల్మీకి రామాయణం, భగవద్గీత ఎక్కువగా చదివారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు,తహసిల్దార్ పి.బాలాజీ,ఎంపీడీవో ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ముందుగా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసినానంతరం భగవాన్ సత్యసాయిబాబా 100వ జయంతి పురస్కరించుకొని ప్రాజెక్ట్ అధికారి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారిణి ఎం.సావిత్రి, డిప్యూటీ తహశీల్దార్ జిలానీ, ఐటీడీఏ మేనేజర్ బి.రాజు, సబ్ అసిస్టెంట్లు నూకరాజు, అప్పలరాజు, నాగరాజు,శోభన్,ఐటీడీఏ అధికారులు రామరాజు, లక్ష్మీరెడ్డి, వై.వెంకట సత్యనారాయణ, మండల సర్వేయర్ లక్ష్మణరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్.నిర్మల, సూపరింటెండెంట్ రాజారెడ్డి, గురుకులం సెల్ అధికారి నాగేంద్ర, వీఆర్వోలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి గాయాలు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ముక్కామల గ్రామానికి చెందిన కౌరు సత్యనారాయణ, తండ్రి. నరసింహమూర్తి, వయస్సు 38 సంవత్సరాలు అను అతను మరియు అదే గ్రామానికి చెందిన బాలం గోవింద, తండ్రి వెంకన్నతో కలిసి నవంబర్ 23వ తేదీ ఆదివారం రవళి స్పిన్నింగ్ మిల్ వద్ద బీడు భూమి నందు గడ్డి కోసుకురావడానికి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై వెళుచుండగా, రవళి స్పిన్నింగ్ మిల్ వద్ద రావులపాలెం నుండి తణుకు వైపు వెళ్తున్న మహీంద్ర థార్ కారు అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి మోటార్ సైకిల్ వెనుక నుండి గుద్దగా ఇద్దరికి గాయాలు తగిలినట్లు, తణుకు ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లసరికి కౌరు సత్యనారాయణ చనిపోయినట్లు, బాలం గోవింద తణుకు నిమ్మగడ్డ హాస్పిటల్ నందు చికిత్స పొందుతునట్లు. మృతుని భార్య అయిన కౌరు విజయలక్ష్మి ఇచ్చిన పిర్యాదుపై పెరవలి ఎస్.ఐ యం.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుండి ఈనెల 29వ తేదీ వరకు రైతన్న మీకోసం వారోత్సవాలు

**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఈనెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు రైతన్న మీ కోసం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ అధికారిని లక్ష్మీ తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ అధికారులు పాల్గొని రైతులతో స్వయంగా గృహ సందర్శన చేసి వ్యవసాయంలోని లాభదాయక సాగు మెలుకువల పై అవగాహన కల్పిస్తారని దీనిని రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయ సాగులో మెలకువలను అలవర్చుకొని సరైన పద్ధతిలో సాగు చేయడం ద్వారా లాభాలు పొందే విధంగా తెలుసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా వ్యవసాయ సాగుపై పంచ సూత్రాలు అనే అంశం రైతులకు తెలియజేయనున్నారని అన్నారు. మరీ ముఖ్యంగా టెక్నాలజీ ఉపయోగించి వ్యవసాయ సాగు చేయడం ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించి లాభాలుఅధికంగా సంపాదించడంఇటువంటి మెలకువలను వ్యవసాయ అధికారులు తెలియజేయనున్నారని అందరూ రైతులు గమనించి వ్యవసాయ అధికారులు గ్రామంలోకి వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి అధికారులు చెప్పే మెరుపులను రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

# స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



కాకినాడ, మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఆదివారం నిర్వహించే సేవా కార్యక్రమాలలో భాగంగా 40 మంది వాలంటీర్లు బృందాలుగా విడిపోయి కళాశాల పరిసర ప్రాంతాలను,సమీపంలో గల పబ్లిక్ పార్క్‌ను శుభ్రపరిచారు. ప్లాస్టిక్ వ్యర్థాలను,పొడి చెత్తను సేకరించారు. ఈసందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఆదివారం సేవకు కొంత సమయాన్ని కేటాయించడం అభినందించే విషయమని అన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ విషయమై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని అన్నారు. ఇంటి చుట్టూ తడిగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ చల్లాలని, దోమలను నివారించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించే ప్రయత్నం చేయాలని అన్నారు . స్వచ్ఛభారత్ నిర్మాణం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## యువత శారీరక దారుఢ్యం కలిగి ఉండాలి

**- యువ నేత గోపి**



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యువత వ్యాయామం ద్వారా శారీరకదారుఢ్యం కలిగి ఉండాలని ఏలేశ్వరం నగర పంచాయతీ కాలేజ్ గ్రౌండ్ యూత్ ఏర్పాటు చేసిన దేశం నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ సూచించారు. ఆదివారం శ్రీ వీర హనుమాన్ వ్యాయామ శాల (జిమ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోపి పాల్గొని ప్రారంభించారు.నూతన వ్యాపారం ఈ సందర్భంగా బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ నగర పంచాయతీ ప్రజలందరూ ఈ జిమ్ ను సద్వినియోగం చేసికొని మంచి ఆరోగ్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, పెంద్ర శ్రీను,కోణాల వెంకటరమణ, ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం వర్కింగ్ కమిటీ చైర్మన్ వాగు రాజేష్, నాయకులు బుగత శ్రీను, రాయుడు,చిన్నారుచి రమేష్,సామంతుల గోపి, సామంతుల రాంబాబు,కర్రోతు గాంధీ, కిలారి రామచంద్రరావు,శంకానిబాబ్జి, ఇమ్రాన్ ఖాన్, బత్తుల నాగేశ్వరావు, కాలేజ్ గ్రౌండ్ అండ్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం - పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి. ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామ చంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ,క్రాంతివీర్,గౌరి,వరహాలు,లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసిన కందుల చిట్టిబాబు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవ సేవ అని ఇతరులకు మంచి చేయడం ద్వారా మనకి మంచి జరుగుతుందని తెలియజేసిన మహోన్నత వ్యక్తి పుట్టపర్తి సాయిబాబా అని తెదేపా నాయకుడు, జెడ్ రాగంపేట గ్రామ సర్పంచి కందుల చిట్టిబాబు అన్నారు. గండేపల్లి మండలం జెడ్. రాగంపేట గ్రామంలో ఆదివారం పుట్టపర్తి సాయిబాబా 100 వ జయంతి వేడుకలను కందుల చిట్టిబాబు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలోని పుట్టపర్తి సాయిబాబా చిత్రపటం వద్ద బాబా వారికి ఊయల,కుర్చీ, పూలపాన్పులను ప్రత్యేక పూలతో అలంకరించారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక మేళా తాళాలతో బాబా వారి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామంలోని 250 మంది వృద్ధులకు, వికలాంగులకు, 50 వేల రూపాయలు విలువైన దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలోని ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల చంటమ్మ, కందుల చిట్టిబాబు దంపతులు, విజయ్, వినయ్ దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**– మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** పిపిపి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేస్తే వైద్య విద్య పూర్తిగా కార్పొరేట్ల కబంధ హస్తాలలోకి పోయి పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు వైద్య సౌకర్యం అందని ద్రాక్షలా మారిపోతుందని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటి కో-కన్వీనర్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు.ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేట్ పరంచేయడానికి మొగ్గు చూపడం దురదృష్టకరం అని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. సి.పి.యం. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయడంతో పాటు ప్రజారోగ్యాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 17మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైద్య విద్యను ప్రైవేటుపరం చేస్తే ఫీజులు గణనీయంగా పెరుగుతుయాన్నారు. దాని వల్ల నిరుపేద విద్యార్థులకు అవకాశాలు తగ్గుతాయని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి చాలా మంది నిరుపేద విద్యార్థులు నీట్ లో సీట్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సి.పి.ఐ. రాష్ట్ర నాయకులు కె.సత్తిబాబు, పరిశ్రమల శాఖ పూర్వ అడిషనల్ డైరెక్టర్ ఎ.వి.పటేల్, సి.పి.యం. జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, మాజీ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఐ.ఎస్. మల్లేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. దుర్గా ప్రసాద్, సీఐటీయు కార్యదర్శి ఎన్. బలరాం, ఏ.పి. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఛైర్మన్ కామన ప్రభాకరరావు, దళిత నాయకులు పెయ్యాల పరశురాముడు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమర్తి రవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డి.వి రాఘవులు, డిబియంఎస్ జాతీయ కార్యదర్శి కొంకి రాజామణి, ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు, కెవి పిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు, దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి




**– ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఫెడరేషన్ పిలుపు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈనెల అనగా నవంబర్ 29, 30 తేదీలలో పిఠాపురంలో జరగబోయే విద్యార్థి ఫెడరేషన్ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్‌ను పిఠాపురం స్థానిక ఆర్ఆర్బీ హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ...

దేశ భవితకు బాట చూపే ప్రత్యామ్నాయ నిర్ణేత.. నవసమాజానికి నాంది పలికే దీపిక.. ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 30వ కాకినాడ జిల్లా మహాసభలు జరగనున్నాయని, నేడు రాష్ట్రంలో విద్యాసంస్థల్లో వస్తున్న మార్పులు అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) అని అన్నారు. జరగబోయే ఎస్.ఎఫ్.ఐ 30వ కాకినాడ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, మన సమస్యలను విద్యార్థులమైన మనమే ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఎప్పుడు అండగా మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు లోవరాజు, సత్యం, సిద్దు, చిన్ని అలాగే ఎస్ఎఫ్ఐ పిఠాపురం మండల నాయకులు కరుణాకర్, శశి జాన్, రాము, తేజశ్రీ, రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో కార్మికులు నిరసన




రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం స్థానిక అల్లూరి జంక్షన్ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.లేబర్ కోడ్లు పై రంపచోడవరం సిఐటియూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు,టి శ్రీను అన్నారు.లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున నిరసనలు తెలియజేయాలని నోటిఫై చేసిన ఉత్తర్వులను దగ్ధం చేసి నిరసనలు తెలపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాజవొమ్మంగిలో నిరసన, నోటిఫై చేసిన ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందదన్నారు.ఈ సందర్భంగా సిఐటియు నేతలు రామరాజు, శ్రీను, వెంకటలక్ష్మి,తదితరులు మాట్లాడుతూ.కార్పొరేట్ శక్తులను కాపాడటానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి తేటతెల్లమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు.బీహార్ ఎన్నికల అనంతరం నోటిఫై చేయడంతో తన కుటిలత్వాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు.మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై,లేబర్ కోడ్ల రద్దుకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది.ఈనెల 26న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి,ఆశ,వివోఏ, భవన నిర్మాణం, పంచాయతీ తదితర రంగాల కార్మికులు సిహెచ్ కుమారి, వై రాజ్యలక్ష్మి,సూర్య కుమారి, రత్నం, సత్యవతి, రాజేశ్వరి, రమణి, లక్ష్మి, గెడ్డమ్మ, రత్నకుమారి, ఎస్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్డీఓ కార్యాలయంలో పిజిఆర్ఎస్ నిర్వహణ - ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దా పురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవల సినదిగా ఆమె తెలిపారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** నవంబర్ 24వ తేదీ సోమవారం మరియు నవంబర్ 25వ తేదీ మంగళవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 11 కెవి తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు ఫీడర్ పై ఆర్డిఎస్ఎస్ పనులలో భాగంగా 24 గంటల విద్యుత్ సరఫరా నిమిత్తం 33/11 కె.వి పెరవలి సబ్‌స్టేషన్ పరిధిలో గల తీపర్రు గ్రామమునకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. వ్యవసాయ విద్యుత్ ఉదయం 04.00 గంటల నుండి ఉదయం 09:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 03:00 నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ఇవ్వబడును. కావున గృహ విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎన్. నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేటర్లు కోరారు.

## ప్రత్యేక మండలానికి ఎస్.టి. కమిషన్ ఛైర్మనుకు వినతి



శంఖవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఉప ప్రణాళిక ప్రాంతం (నాన్ షెడ్యూల్డు ఏరియా)లోని శంఖవరం మండలం పెదమల్లాపురం కేంద్రంగా ప్రత్యేక గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్.టి కమిషన్ ఛైర్మను ఎస్.బొజ్జిరెడ్డికి గిరిజనులు వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలోని అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామిని ఆదివారం ఉదయం ఆయన దర్శించు కున్నారు.

ఈ సందర్భంగా ఆయన్ని పెదమల్లాపురం ప్రత్యేక గిరిజన మండలం సాధన సమితి పెద్దలు కొందరు కలిసి ఈ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నియోజకవర్గంలోని శంఖవరం, ప్రత్తిపాడు, రౌతులపూడి, కోటనందూరు, ఏలేశ్వరం మండలాల్లోని 13 గిరిజన గ్రామ పంచాయితీల పరిధిలోని 59 ఆదివాసీ గ్రామాలను కలపి పెదమల్లాపురం కేంద్రంగా ప్రత్యేక గిరిజన మండలాన్ని ఏర్పాటు చేయాలని, ఈ విజ్ఞప్తిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వెళ్ళాలని గిరిజనులు కోరారు.

అలాగే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అన్నింటినీ ఈ ప్రత్యేక మండలంలోని ఆదివాసీలు, ఆదివాసీ తెగల ప్రజలు అందరికీ అమలు చేయాలని, సుధీర్ఘ కాలంగా గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, మా ఆదివాసీలకు తగు న్యాయం చేయాలనీ గిరిజనులు వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఎస్.టి. కమిషన్ ఛైర్మను ఎస్.బొజ్జిరెడ్డి ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు.

# "కాలం చెల్లిన మందుల" ఆరోపణపై జీజీహెచ్ స్పష్టీకరణ

- విచారణ కమిటీ ఏర్పాటు
- సూపరింటెండెంట్ డా పివివి సత్యనారాయణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో "రాజమండ్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాలం చెల్లిన బీపీ మందులు ఇస్తున్నారు" అనే ఆరోపణలు వ్యాప్తి చెందడంతో ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం కావడంతో, ఆదివారం ఉదయం రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆసుపత్రి అధికారులు అత్యవసరంగా పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. పీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రకటించిన పోస్ట్‌కు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టంచేశారు.

వైరల్ అయిన పోస్టులో చూపించిన రెండు౼ామీాాణ×ూ×చీజు మాత్రల బ్యాచ్ నంబర్లను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి డ్రగ్ స్టోర్, ఫార్మసీ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, జారీ రిజిస్టర్లను సమగ్రంగా పరిశీలించిన తర్వాత, ఆ బ్యాచ్ మందులు జీజీహెచ్‌లో ఎప్పుడూ అందలేదని నిర్ధారించామని తెలిపారు. పోస్టు చేసిన వ్యక్తిని ఆసుపత్రి యంత్రాంగం సామాజిక మాధ్యమం ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ, ఎటువంటి స్పందన రాలేదని అధికారులు వివరించారు. వైరల్ పోస్టులో పేర్కొన్న అనారోగ్యానికి సంబంధించి ఆ వ్యక్తి వివరాలు కూడా తెలియడం జరగలేదనీ సూపరింటెండెంట్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వారి ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించబడిందని, మరింత నిశితంగా విచారణ దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా సంబంధిత అన్ని ఔషధాలపై నిశితంగా శోధన చేపట్టినట్లు తెలిపారు. జీజీహెచ్ డ్రగ్ స్టోర్‌లో ఉన్న అన్ని మందులు గడువు తేదీలు పరిశీలించిన తర్వాతే రోగులకు అందజేస్తున్నామని, వైద్యసేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఆరోపణలు నిరాధారమని స్పష్టంచేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కూడా దృష్టి పెట్టగా, సీఎం చంద్రబాబు సీరియస్‌గా పరిగణించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు విలేకరులు అడుగగా, ఈ అంశం పై సంపూర్ణ నివేదికను జిల్లా కలెక్టర్ ద్వారా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపించా మన్నారు .కాగా, విజయవాడ సెంట్రల్ డ్రగ్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బాలు గారు శనివారం రాజమహేంద్రవరం వచ్చి ఈ అంశంపై ప్రత్యేకంగా విచారణ నిర్వహించినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. అయితే ఈ సందర్భంగా సదరు మందులు జీజీహెచ్ లో ప్రిస్క్రైబ్ చెయ్యడం జరగలేదని నిర్ధారణ చేసినట్లు తెలిపారు. పోస్టులో పేర్కొన్న టాబ్లెట్లు రాజమహేంద్రవరం లోని ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఇవ్వబడినవని ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, పోస్టు చేసిన వ్యక్తి పూర్తి వివరాలు ఇవ్వకపోవడంతో స్థలం ఖచ్చితంగా నిర్ధారించడానికి అవకాశం లేకపోయిందని తెలిపారు.

ఈ సమావేశంలో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ పి. శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఎస్కే నసీరుద్దీన్, ఆర్ఎంవో ఏవి సుబ్బారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

విచారణ కమిటీ ఏర్పాటు: రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనా జనరల్ ఆసుపత్రిలో రోగులకు గడువు ముగిసిన మందులు ఇవ్వబడినట్లు వచ్చిన ఆరోపణలపై తక్షణం సమగ్ర విచారణ చేపట్టేందుకు జిల్లా పరిపాలన నాలుగు మంది అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇన్‌చార్జ్ డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. కృష్ణం రాజు, ఇన్‌చార్జ్ సీఎఏఎస్%–%ఆర్ఎంఓ డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) డాక్టర్ షేక్ నసీరుద్దీన్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ (మెయిన్ స్టోర్స్) పీ. శ్రీనివాస్ సభ్యులుగా 24.11.2025న విచారణ నిర్వహించి, పూర్తి వివరాలతో 24 గంటల్లోపు నివేదికను కలెక్టర్‌కు సమర్పించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు.

# విద్యుత్ షాక్‌తో మరణించిన కుటుంబానికి జనసేన పార్టీ చెక్ అందజేత



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** గత ఏప్రిల్ నెలలో పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో విద్యుత్ షాక్‌తో మరణించిన పల్లపు సురేష్ బాబు కుటుంబానికి ఆదివారం తాడేపల్లిలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు సమక్షంలో జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు నాయకత్వంలో ఆకుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కుని అందించడం జరిగింది

.ఈసందర్భంగా పల్లపు సురేష్ భార్యకు అవుట్సోర్సింగ్ విధానంలో ఉద్యగం కల్పించేందుకు డిసిసిబి చైర్మన్ బాబు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమాలు జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పిట్ట జానకి రామారావు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# క్వారీపై ఫిర్యాదు చేసిన బాధితులకు బెదిరింపు

- బాధిత మహిళల ఆవేదన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న మెటల్ క్వారీ లపై ఫిర్యాదు చేసిన బాధితురాలి ఇంటికి వెళ్లి కంప్లైంట్ వెనక్కి తీసుకోవాలని ఒక పోలీసు హెడ్ కానిస్టేబుల్ బెదిరించినట్టు బాధిత మహిళలు ఆదివారం తెలిపారు. రంపచోడవరం మండలం నరసాపురం మెటల్ క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులు ఇటీవల రంపచోడవరం ఐటీడీఏ పిఓకు ఫిర్యాదు చేసారు. కాగా క్వారీ నిర్వాహకులతో కుమ్మక్కైన కొంతమంది గ్రామస్తులు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి బాధితురాల కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంపై బాధితురాలు రంపచోడవరం పోలీస్ స్టేషన్ మొదలు ఐటీడీఏ అధికారులు, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉన్నతి స్థాయి అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేసారు. అయితే తాజాగా పోలీసు శాఖలో పనిచేస్తున్న ఒకహెడ్ కానిస్టేబుల్ నేరుగా ఫిర్యాదుదారుల ఇంటికి (దిరిసినపల్లి) వెళ్లి "క్వారీ గురించి చేసిన ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని, నీకు ఏదైనా జరగవచ్చు అని బెదిరించనట్లు" బాధితురాలు తమ దృష్టికి తీసుకువచ్చిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని అంత తేలిగ్గా వదిలిపెట్టబోమని, న్యాయం కోసం పోరాటం చేస్తున్న బాధితురాలిని క్వారీ నిర్వాహకులతో జతకట్టిన పోలీసులు బెదిరించి వెనక్కి తగ్గమని చెప్పడాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హెడ్ కానిస్టేబుల్ పూర్తి వివరాలు సేకరించి, బాధితురాలు పక్షాన పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. న్యాయం కోసం పోరాడే ఆదివాసులు పక్షాన ఆదివాసీ సంక్షేమ పరిషత్ నిలబడుతుందన్నారు. ఏజెన్సీలో క్వారీలు వల్ల నష్టపోతున్న బాధితులు ఎవరు ఇటువంటి బెదిరింపులకు భయపడవద్దని ఆయన తెలియజేశారు. బాధితురాలి ఫిర్యాదుపై పోలీసుశాఖ,ఇతర అధికారులు సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేసారు.

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణ పరిధి రెండవ వార్డులో ఇంటింటా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉబా జాన్‌మోజెస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాగా సురేష్ కుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు ఇరుసుమళ్ళ సాయి, వార్డు కౌన్సిలర్ పాలికి కుసుమ చంటిబాబు, పార్టీ నాయకులు వారా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి గ్రామ శివారున ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బైరన్ అబ్దుల్ మహమ్మద్ అబ్దుల్ కరీం (29) బుల్లెట్ బైక్ పై నర్సీపట్నం వైపు నుండి రాజవొమ్మంగి కన్నయమ్మపేట వైపు వస్తుండగా ఎదురుగా బ్రాందీ షాపు వైపు వెళుతున్న బొలోరా వాహనం, బుల్లెట్టు ఎదురెదురుగా ఢీకోవడంతో బైక్ పై ప్రయాణిస్తున్న అబ్దుల్ కరీం కు తీవ్ర గాయాల అయ్యాయి.

ఈ ప్రమాదంలో కరీం కుతలకు, కుడి కాలు కుడి చేయి దెబ్బతిన్నాయి. క్షతగాత్రుని స్థానిక పీహెచ్సీకి తరలించగా వైద్యులు, స్టాఫ్ నర్స్ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు రెఫెరల్ చేశారు. ఏపీఐఐసీ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో క్షతగాత్రుడు కరీంకు వైద్య పరీక్షలు చేయించి మెరుగైన వైద్యం కోసం రిఫరల్ చేయించారు.

## రాజవొమ్మంగిలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంలో ఆదివారం శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్దఅధికారులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా వారి చిత్రపటాన్ని పెట్టి పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ పురోహితులు భయా భానుమూర్తి సత్య సాయి బాబా వారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు ఎంపీడీవో యాదగిరి శ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ లోత లక్ష్మణరావు,తాసిల్దార్ సత్యనారాయణ కార్యక్రమం నిర్వహించారు. ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్థం అని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు. తెలిపారు.